11th Year Anniversary
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 119 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప ఆదివారం 4 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :119 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA SUN 4 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం

- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



**పెన్ పవర్ డెస్క్:**పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (CMIE) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ. 26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్
- పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత

వివరాలు 2లో..



## నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు

### టీవీకే పార్టీ అధికార ప్రతినిధి

- టీవీకే, కాంగ్రెస్ కూటమి పొత్తుకు సంకేతాలు ఇచ్చిన అధికార ప్రతినిధి
- మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో రెండు పార్టీల విధానాలు ఒకేలా ఉంటాయని వ్యాఖ్య
- ఆ కోణంలో కాంగ్రెస్, టీవీకే భాగస్వాములన్న ఫెలిక్స్ గెరాల్డ్

వివరాలు 2లో..

## గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

- ఆలయంపైకి మందుబాబు ఎక్కడం చాలా దుణమన్న భూమన
- కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష్ట మంటగలుస్తోందని వ్యాఖ్య
- టీటీడీ ఛైర్మన్ వీఐపీల సేవలో మునిగిపోయారని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో జరిగిన ఘటన టీటీడీ భద్రతా వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆలయ రాజగోపురంపైకి మద్యం సేవించిన ఒక వ్యక్తి ఎక్కి... "మందు ఇవ్వకపోతే కిందకు దిగను" అంటూ హల్‌చల్ చేయడం భక్తులను కలవరపెట్టింది. ఈ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సంఘటన జరగడం భద్రత ఎంత డొల్లగా ఉందో స్పష్టంగా చూపిస్తోందని ఆయన

వివరాలు 2లో..

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్ దేనన్న అమర్నాథ్
- ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కితాబు
- ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని

వివరాలు 2లో..

వెనెజులాపై అమెరికా దాడి...

## భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా



- వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడి, అధ్యక్షుడు మదురో నిర్బంధం!
- ఇది సార్వభౌమాధికారంపై దాడిగా అభివర్ణించిన పలు దేశాలు
- అమెరికా చర్యను తీవ్రంగా ఖండించిన రష్యా, ఇరాన్, క్యూబా
- వెంటనే ఐరాస భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్
- వెనెజులా ప్రజలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసిన రష్యా

వివరాలు 2లో..

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం




- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన ప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర

వివరాలు 2లో..

## "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- పని విషయంలో చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉంటారని వెల్లడి
- వినాయక చవితి రోజు కూడా బస్సులోనే రివ్యూ పెట్టారని గుర్తుచేసుకున్న వైనం
- ఆయన హయాంలోనే హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు
- గతంలో అధికారులకు విలువ ఉండేదని, ఇప్పుడు ఆ స్క్రిప్ట్ మారిపోయిందని వ్యాఖ్య




**పెన్ పవర్ డెస్క్:**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని, ఆయన పనితీరును వివరిస్తూ ఒక ఆసక్తికరమైన ఘటనను పంచుకున్నారు.

వివరాలు 2లో..

ఆకాశంలో అద్భుతం..2026లో

## కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్



**పెన్ పవర్ డెస్క్:**ఆకాశంలో అద్భుతం.. చందమామ జిగేల్ మంటూ వెలుగులు చిమ్ముతూ చూసేవారిని అబ్బురపర్చాడు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా చంద్రుడు కనిపించాడు. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఆకాశంలో సూర్యాస్తమయం తర్వాత ప్రకాశవంతంగా, పెద్దగా దర్శనమిచ్చాడు. 2026లో తొలిసారి స్కైవాచర్లకు కనువిందు చేశాడు సూపర్ మూన్. వోల్ఫ్ పౌర్ణమి సందర్భంగా

వివరాలు 2లో..


# రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం





- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి


**పెన్ పవర్ డెస్క్:**గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు. తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని

వివరాలు 2లో..

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత
- ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో

వివరాలు 2లో..




## బ్రెయిలీ లిపి రూపశిల్పికి శతకోటి వందనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉపాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభమైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాళుగా నిలుస్తున్నది. నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈ ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచుకోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికంలోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం. 2026 ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ ఇతివృత్తంగా "అంధులు, దృష్టిదోషం ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనందభాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

# తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- మొదటి పేజి తరువాయి
పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు.(రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు.ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవా లని హితవు పలికారు.జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు

తమ పార్టీ అధినేత, నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మంచి మిత్రులని టీవీకే పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ తెలిపారు. రానున్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో టీవీకే, కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయని, ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేతలతో టీవీకే అధ్యక్షుడు విజయ్ చర్చిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తుకు సంకేతాలు ఇచ్చారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో టీవీకే, కాంగ్రెస్ పార్టీ విధానాలు ఒకే విధంగా ఉంటాయని అన్నారు. ఆ కోణంలో చూస్తే తాము భాగస్వాములమని అన్నారు. విజయ్, రాహుల్ గాంధీ కూడా మంచి మిత్రులని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీవీకే పొత్తుకు చాలా

అవకాశాలు ఉన్నప్పటికీ, ఇరువర్గాలు కొన్ని విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు.

పొత్తు ప్రతిష్ఠంభనకు తమిళనాడు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు. ఇక్కడి నేతలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీవీకేతో కలవడానికి వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. ఇరుపార్టీల మధ్య పొత్తు కుదిరితే మైనారిటీ, బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

## ఆకాశంలో అద్భుతం..2026లో కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్

- మొదటి పేజి తరువాయి
కనిపించే ఈ సూపర్ మూన్ వోల్ఫ్ మూన్ అని కూడా అంటారు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపించింది. ఈ ఏడాది సాధారణ పౌర్ణమి కంటే దాదాపు 30 శాతం ప్రకాశవంతంగా , దాదాపు 14 శాతం పెద్దదిగా కనిపించాడు. చాలా మంది స్కైవాచర్లు ఎటువంటి ప్రత్యేక పరికరాలు లేకుండా దృశ్యాన్ని ఆస్వాదించారు. గౌహతిలో చంద్రుడు వెచ్చని నారింజ-పసుపు రంగులో తక్కువ ఎత్తులో కనిపించాడు. భువనేశ్వర్, కోల్ కతా, లక్నోలలో కూడా ఇదే దృశ్యం కనిపించింది. అక్కడ ప్రజలు ప్రకాశించే చంద్రుని ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. జనవరి నెలలో వచ్చే పౌర్ణమి చంద్రుడిని వోల్ఫ్ మూన్ అని పిలుస్తారు. ఉత్తరాది జానపద కథల నుంచి ఈ పేరు వచ్చింది. అక్కడ ప్రజలు దీర్ఘ శీతాకాలపు రాత్రులలో తోడేళ్ళు ఎక్కువగా అరుస్తాయని నమ్ముతారు. చంద్రుడిని కొన్నిసార్లు యూల్ తర్వాత చంద్రుడు అని కూడా పిలుస్తారు.సూపర్ మూన్ ను కంటితో చూడొచ్చు. అయితే బైనాక్యులర్లు, చిన్న టెలిస్కోప్ లను ఉపయోగించి చూస్తే చంద్రుని ఉపరితలం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అక్టోబర్ లో ప్రారంభమై నాలుగు నెలలు సాగిన సూపరమూన్ పరుగుకు సూపర్మూన్ ముగింపు పలికింది. ఇలాంటి అద్భుత దృశ్యాలను చూడాలంటే.. 2026 చివరి వరకు వేచి చూడాల్సిందే.

# వెనెజులాపై అమెరికా దాడి... భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా

వెనెజులాపై అమెరికా శనివారం భారీ సైనిక దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించి దేశం నుంచి తరలించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ప్రకటించారు. అమెరికా చేపట్టిన ఈ చర్యను రష్యా, ఇరాన్, క్యూబాతో సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దారుణంగా ఉల్లంఘించడమేనని మండిపడ్డాయి.అమెరికా చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఇలాంటి చర్యలను సమర్థించుకోవడానికి ఉపయోగించే సాకులు నిలకడలేనివి. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం వల్లే ఈ దాడి జరిగింది. లాటిన్ అమెరికా శాంతి క్షేత్రంగానే ఉండాలి. వెనెజులా తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే హక్కుకు హామీ ఇవ్వాలి. వెనెజులా ప్రజలకు మా సంఘీభావం ఉంటుంది" అని రష్యా స్పష్టం చేసింది. ఈ అంశంపై తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలన్న వెనెజులా డిమాండ్‌కు రష్యా మద్దతు ప్రకటించింది.మరోవైపు, క్యూబా అధ్యక్షుడు మిగ్యూల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని 'నేరపూరిత చర్య'గా అభివర్ణించారు. ఇది వెనెజులా ధైర్యవంతులైన ప్రజలపై జరుగుతున్న 'అగ్రరాజ్య ఉగ్రవాదం' అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను పిరికిపంద చర్యగా ఖండించారు.ఇరాన్ విదేశాంగ శాఖ కూడా అమెరికా దాడిని తీవ్రంగా ఖండించింది. ఇది దురాక్రమణ చర్య అని, ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రాథమిక సూత్రాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. తన సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే హక్కు వెనెజులాకు ఉందని, అమెరికా 'దండయాత్ర'ను తక్షణమే ఆపడానికి అంతర్జాతీయ సమాజం తన చట్టపరమైన, నైతిక బాధ్యతను నెరవేర్చాలని ఇరాన్ పిలుపునిచ్చింది.

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి
అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ.1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు.2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి
డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే-47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- మొదటి పేజి తరువాయి
పని రాబట్టడంలో చంద్రబాబు తీవ్రతను, అదే సమయంలో తన చమత్కారాన్ని గుర్తుచేసుకున్నారు. 'జర్నలిస్ట్ డైరీ' యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, చంద్రబాబుతో పనిచేయడం ఇబ్బందిగా కాకుండా, ఆయన ఆలోచనా వేగాన్ని అందుకోవడానికి చేసే ఒక తీవ్రమైన కృషిలా ఉండేదని ఆయన అభివర్ణించారు. ఆలోచనా శక్తి లేని అధికారుల్లోకి కూడా తన ఆలోచనలను ప్రవేశపెట్టడానికి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించేవారని, ఆయన్ను చూస్తే కొన్నిసార్లు జాలి కలిగేదని సరదాగా వ్యాఖ్యానించారు. ఒకానొక వినాయక చవితి రోజు జరిగిన గమ్మత్తైన సంఘటనను సుబ్రహ్మణ్యం గుర్తుచేసుకున్నారు. అధికారులందరితో కలిసి బస్సులో పర్యటిస్తున్నప్పుడు, అప్పటి హోంమంత్రి దేవేందర్ గౌడ్‌తో, "సార్, ఈరోజు మేమంతా వినాయకుడికి పూజ చేసుకోకుండా 'చంద్రుడిని' చూస్తున్నాం. మాకు ఏదో కీడు జరిగేలా ఉంది, మీరే కాపాడాలి" అని సరదాగా అన్నాను. నా మాటలకు ఆయన పెద్దగా నవ్వేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు, చంద్రబాబు మమ్మల్ని బస్సు ఎక్కించి అక్కడే రివ్యూ మొదలుపెట్టారు. అప్పుడు కూడా వదల్లేదు" అని ఎల్వీ వివరించారు. ఆ రివ్యూ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని డిపార్ట్‌మెంట్లలో మార్పు కనిపిస్తోంది. కానీ దీనికోసం నేను ఎంత శ్రమపడాల్సి వచ్చింది? ఎంత తోమితే ఈ మార్పు వచ్చింది?" అని అన్నారని ఎల్వీ తెలిపారు. సరిగ్గా అదే సమయంలో తాను ఎదురుగా ఉండటంతో, "సార్, మమ్మల్ని మరీ ఎక్కువగా తోమకండి. అరిగిపోతాం" అని అన్నట్లు చెప్పారు. దానికి చంద్రబాబు నవ్వు ఆపుకుని, "నీతో ఇదే ప్రాబ్లం సుబ్రహ్మణ్యం, వర్క్‌ను సీరియస్‌గా తీసుకోవు" అని అన్నారని ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నారు.

అయితే, చంద్రబాబు అంత సీరియస్‌గా పనిచేయడం వల్లే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఆయన హయాంలో హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆ సంస్కరణలను చూసి ప్రపంచ బ్యాంకు సైతం ఆశ్చర్యపోయిందని, వాటర్ సెక్టార్‌పై అధ్యయనం చేయాలనుకునే వారిని హైదరాబాద్‌కు పంపించేదని తెలిపారు. ఢిల్లీ జల్ బోర్డు బృందం కూడా

ఇక్కడికి వచ్చి తమ పనితీరును అధ్యయనం చేసిందని గుర్తుచేశారు. రెవెన్యూ పెంపు, జవాబుదారితనం, సిటిజన్ చార్టర్ వంటి అంశాలపై చంద్రబాబు లోతుగా దృష్టి సారించేవారని ఆయన ప్రశంసించారు.తొమ్మిది మంది ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన అనుభవం తనకు ఉందని చెబుతూ, గతంలో అధికారుల సలహాలకు, సూచనలకు ఎంతో గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ 'స్క్రిప్ట్ మారిపోయింది' అని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అధికారులు స్వేచ్ఛగా పనిచేస్తూ, కొత్త ప్రయోగాలను ప్రోత్సహించే వాతావరణం ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి
ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు.మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

# గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి
మండిపడ్డారు.గోవింద రాజస్వామి ఆలయంలో జరిగినది అత్యంత దారుణమని వ్యాఖ్యానించిన భూమన... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ ప్రతిష్ఠ పూర్తిగా మంటగలుస్తోందని ఆరోపించారు. ఎంత సేపు గొప్పలు చెప్పుకోవడమే తప్ప, ఆలయ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వీఐపీ సేవల్లో మునిగి, ఆలయ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని భూమన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. తిరుమల కొండపై మద్యం, మాంసం సులభంగా దొరుకుతోందని, ఇది పవిత్రతకు భంగం కలిగించే విషయమని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు ఇచ్చిన దర్శన చిట్టా ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. దర్శనాల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల గోడును పట్టించుకోవడం మానేశారని, తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నమే కనిపించడం లేదని భూమన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో నుంచి వచ్చే సిఫార్సు లేఖలకే దర్శనాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి
మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు.

తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు. మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

## పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ కు సోదర వియోగం

సూళ్లూరుపేట, పెన్ పవర్,జనవరి 3ప్రముఖ పారిశ్రామిక కొండేపాటి గంగా ప్రసాద్ సోదరుడు సత్యనారాయణ సోదరుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి సత్యనారాయణ చౌదరి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కొండేపాటి గంగా ప్రసాద్ తోపాటు సత్యనారాయణ చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు



# రాత్రి వేళ ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన తిరుపతి సీసీఎస్ పోలీసులు.

తిరుపతి/పెన్ పవర్/జనవరి 03తిరుపతి నగరంలోని నారాయణపురం ప్రాంతంలో రాత్రి వేళ ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను తిరుపతి సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టు చేయబడిన నిందితులు పెరుమాళ్ కృష్ణ (వయస్సు 54 సంవత్సరాలు) మరియు అతని కుమారుడు సంతోష్ కుమార్ (వయస్సు 26 సంవత్సరాలు). వీరు కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరు నగరంలోని మల్లేశ్వరం ప్రాంతానికి చెందినవారిగా గుర్తింపు. గత 15 సంవత్సరాలుగా తిరుపతిలో నివాసం ఉంటూ, పెరుమాళ్ కృష్ణ కర్ణాటక రాష్ట్రంలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. అతని కుమారుడు సంతోష్ కుమార్ కూడా తన తండ్రితో కలిసి 2025 జనవరి నుండి తిరుపతి పట్టణంలోని సుభాష్ నగర్, సుబ్బారెడ్డి నగర్, నారాయణపురం ప్రాంతాల్లో ఇళ్ల దొంగతనాలు చేసినట్లు గుర్తించారు.కేసు వివరాలు:ఈ ఘటనలో సుమారు రూ.18.30 లక్షల విలువైన ఆస్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 162 గ్రాముల బంగారు నగలు, 1,136 గ్రాముల వెండి ఆభరణాలు, మూడు సెల్ ఫోన్లు, ఒక వాచ్ మరియు రూ.5,000 నగదు ఉన్నాయి.ఆడిటర్‌గా పనిచేస్తున్న చి. గోపాల కృష్ణ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి తన కుమారుడి వైద్యం నిమిత్తం 2025 నవంబర్ 28న చెన్నైకి వెళ్లి ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి



2025 డిసెంబర్ 10న ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించబడినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇళ్ల దొంగతనాలను ఛేదించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్. గారి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ శ్రీ బి. నాగభూషణరావు గారి పర్యవేక్షణలో, సీసీఎస్ డీఎస్పీ శ్రీ వై. శ్యామ్ సుందరం గారి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు 2026 జనవరి 2న మధ్యాహ్నం మంగళం రోడ్డులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి దొంగతనానికి సంబంధించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన నిందితుడు పెరుమాళ్ కృష్ణ గతంలో బెంగళూరు, హోసూరు ప్రాంతాల్లో పలు ఇళ్ల దొంగతనాలకు పాల్పడి జైలుశిక్ష అనుభవించినట్లు విచారణలో వెల్లడైంది. 2025 నుండి తిరుపతి పట్టణ ప్రాంతంలో తన కుమారుడితో కలిసి ఇళ్ల దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కాడు.ఈ కేసును ఛేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన సీసీఎస్ ఇన్స్పెక్టర్లు ఎన్. శివకుమార్ రెడ్డి, ఎం. దివాకర రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. నాగార్జున రెడ్డి మరియు క్రైమ్ పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించి నగదు రివార్డులు అందజేశారు అని అదనపు ఎస్పీ, క్రైమ్, తిరుపతి జిల్లా వారు తెలిపారు.

## మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, జనవరి, 03 :శ్రీకాళహస్తి నియోజకవర్గంశాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు (తేదీ: 03-01-26 శనివారం) స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గ బి.సి. విభాగం అధ్యక్షులు మేకల దొరై రాజు, నియోజకవర్గ బి.సి. విభాగం ప్రధాన కార్యదర్శి మద్దు మునిరాజ యాదవ్, మరియు పట్టణ బి.సి. విభాగం అధ్యక్షులు పి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా బి.సి. విభాగం నేతలు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే ఒక వ్యక్తి కాదని ఒక విప్లవం అని, ఆనాడు బి.సి.లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అనగద్రొక్కబడి ఉండేవారని, వారిని చైతన్యపరిచి ముందుకుతీసుకురావాలని ఆ దంపతులు మహాత్మా జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే గ్రామ గ్రామాన తిరిగి బి.సి.లకు విద్యాను అందించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది సమాజంలో వారిని ముందుకు నడిపే క్రమంలో సావిత్రిబాయి ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మీద నిప్పులు పోసేవారని, రాళ్ళతో కొట్టేవారని అనేక రకాలుగా అవమానించే వారని అయినా కూడా బి.సి.ల



అభ్యున్నతి కోసం కృషి చేసినారని కొనియాడారు.అలాగే స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి బి.సి.లను రాజకీయంగా, సామాజికంగా ముందుకు నడిపారు. స్థానిక సంస్థలలో బి.సి.లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి బి.సి.లను రాజకీయంగాప్రోత్సహించారు. ఆ తర్వాత వచ్చిన నారా చంద్రబాబు నాయుడు పాలనలో బి.సి.లను అక్కున చేర్చుకొని బి.సి.లను అభివృద్ధి చేశారు. బి.సిలకు కార్పొరేషన్ లోన్లు ఏర్పాటు చేసి వారికి ఫైనాన్స్‌లు ద్వారా లోన్లు ఏర్పాటు చేసి వారిని రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా కూడా అభివృద్ధి చేశారు.ప్రస్తుతం బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కూడా బి.సి.లకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి బి.సి.లను ముందుండి నడిపారు. అలాగే వారి వారసులైన ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ,కూడా బి.సి.లను అక్కున చేర్చుకొని వారికి రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించి, ఆర్థికంగా కూడా ముందుకు నడిపిస్తున్నారు.మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతి. కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు జి విజయ్ కుమార్ ,క్లస్టర్ ఇంచార్జి పేట బాలాజీ రెడ్డ ,రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ కె,వి, ప్రతాప్ రెడ్డి, టౌన్ మైనారిటీ సెల్ షేక్ షరీఫ్ భాష, రాష్ట్ర సాంస్కృతిక విభాగంకార్యనిర్వాహక కార్యదర్శి ఎన్ సుబ్రమణ్యం ఏ బుజ్జి, పార్లమెంట్ బి.సి. విభాగం కార్యదర్శి ఎం,ఎస్, రెడ్డి, రూరల్ బి.సి. విభాగం అధ్యక్షులు ం ఈశ్వర్ రెడ్డి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఏ మురళి, రాంబాబు, ఆర్ముగం, 9వ వార్డు ఇంచార్జి ఆర్ టి సి రామచంద్రయ్య, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ గంగి రెడ్డి,డైరెక్టర్ షఫీ,యూనిట్ ఇంచార్జి వై, బతయ్య యాదవ్, యు, రజినీకాంత్, సుజిత్ రెడ్డి, సాయి నాయుడు, మునిమోహన్, లోకేష్, శంకర్ రెడ్డి, జయచిత్రం, ప్రతాప్, దామోదరం, జి. రమేష్, బషీర్, మిరాజ్, ముజీబ్, లోకేష్, కె. సుబ్రమణ్యం, బాలయ్య, బాలు, ఖాదర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే.

పలమనేరు,పెన్ పవర్,జనవరి 03,భారతదేశంలో గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలేనని ఏపీ ఫోరమ్ ఫర్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహకార్యదర్శి సరస్వతి పేర్కొన్నారు.శనివారం గంగవరం మండలం కల్లుపల్లి పంచాయతీ పరిధి,సామరాజుపల్లి అంగన్వాడి కేంద్రం నందు సావిత్రిబాయి పూలే 159వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే స్త్రీవిద్య,సామాజిక సంస్కరణలకు అంకితమై దేశంలోనే ప్రముఖ ఉద్యమ కారిణిగా పేరుపొందారన్నారు.1848లో జనవరి 1న మొదటి మహిళా పాఠశాలను పూణేలో స్థాపించి



కులమతాలకు అతీతంగా విద్యను అందించారన్నారు.ఎన్నో నిర్బంధాలు,అవమానాలు,బహిష్కరణలకు గురై కోట్లాదిమంది మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగాలు,రాజకీయాల్లో, మహిళా కార్మికులుగా, స్వేచ్ఛా జీవితాన్ని అనుభవిస్తున్నారంటే సావిత్రిబాయి పూలే చూపించిన చలువే నన్నారు.నేటి సమాజంలో ఉన్న మహిళలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ గంగులమ్మ,గ్రామంలోని మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మాత్రమే భారతదేశ మొదటి మహిళా గురువు



పలమనేరు,పెన్ పవర్, జనవరి 03,
భారత దేశంలో మొట్టమొదటి మహిళా గురువు సావిత్రిబాయ్ పూలే నని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు అన్నారు.శనివారం సావిత్రిబాయ్ పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ నందీశ్వరయ్య మాట్లాడుతూ..దేశంలో పురుషాధిక్యత ఎక్కువగా ఉన్న రోజుల్లోఒక స్త్రీ అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన గొప్ప సంఘసంస్కర్త,మానవతావాది,సమసమాజ నిర్మాణం కోసం పాటుపడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని కీర్తించారు.డాక్టర్ జయశంకర్ మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారి మహిళలకు పాఠశాలలను నిర్మించిన ఘనత సావిత్రి బాయి పూలే దంపతులకు దక్కుతుందని, మహిళా సాధికారితకు అనేక రకాలుగా కృషి చేశారని తెలిపారు.డాక్టర్ షేక్ బెనజీర్ మాట్లాడుతూ..నాటి రోజుల్లో మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారని,నేటి ఆధునిక మహిళకు అటువంటి ఇబ్బందులు లేవని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్ కుమార్,శశికళ,హేమలత,వెంకటేష్ బాబు,రుక్మిణి,రాజేష్, జయరాం,మునిశ్వరి,వెంకటసుధ,రజని,కాటప్ప, మాధవి,మాధవీదేవి, పావని,ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్లన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




నాయుడుపేట, పెన్ పవర్, జనవరి 3భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలుశనివారం నాయుడుపేట పట్టణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్,ఉపాధ్యక్షులు ఎస్ రామయ్య,టౌన్ అధ్యక్షులు ఆవులు వినోద్,నూర్ బాస్ సంఘం మండల అధ్యక్షులు సులేమాన్, బీసీ కమిటీ సభ్యులు షేక్ షరీఫ్,రాము,లాయర్ సురేష్,బాలాజీ తదితరులు సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## చిల్లకూరు లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

..పెళ్లకూరు, పెన్ పవర్,జనవరి 3పెళ్లకూరు మండల పరిధిలోని చిల్లకూరు గ్రామంలో గల మోడల్ ప్రైమరీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీ మంగళ గౌరీ మాట్లాడుతూ స్త్రీ సాధికారిత, స్త్రీలకు విద్య కోసం చేసిన సేవలు గురించి వివరించారు. అన్ని రంగాల్లో ఇప్పుడు అన్ని రంగాలలో స్త్రీలు ముందంజలో ఉన్నారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ముఖ్యంగా బాలికలు ఆదర్శంగా ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీ మంగళ గౌరీ, సహ ఉపాధ్యాయురాలు పి. శృతిని సహ ఉపాధ్యాయులు టి. సురేంద్రబాబు, యు. చిన్నబాబు, బి.శివ ప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడు పాలనలో
# రైతులు సుభిక్షంగా వున్నారు

-బుచ్చిరెడ్డి పాళెం మండలం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణి. - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాను.
- పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు భద్రత. - పట్టాదార్ పాస్ బుక్ పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చు.
- దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాం. - గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసాం.
- మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాం. - 5 లక్షల 70 వేల రూపాయలు నిధులు కాగులపాడు గ్రామాభివృద్ధికి కేటాయించాం.
- త్వరలోనే కాగులపాడు జొన్నవాడ లింక్ రోడ్డు మరియు కోవూరు కాలువ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభిస్తాం. - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 3. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసి ఎన్నిల నాటి హామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం కాగులపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. బుచ్చిరెడ్డి పాళెం మండలానికి చెందిన చల్లాయపాళెం 458, పెనుబల్లి 596, పంచేడు 578, దామరమడుగు 752. జొన్నవాడ 268, కలయ కాగొల్లు 334, శ్రీరంగరాజపురం 133, రేబాల 945, నాగమాంబాపురం 269, మినగల్లు 368 కొత్తగా మంజూరైన 4 వేల 713 పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట ప్రభుత్వ రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు సిఎం చంద్రబాబు నాయుడు రైతుల భూములకు భద్రత కల్పించారన్నారు. అత్యాధునిక సాంకేతికతో రూపొందించిన పట్టాదార్ పాస్ బుక్ పై గల క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చని సర్వే నెంబర్లు, పేర్లలో ఏవైనా పొరపాట్లు దొర్లి వుంటే సరిదిద్దుకోవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను కొన్ని ప్రభుత్వ పరంగాను మరికొన్ని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించామన్నారు. గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో హమాలీ కూలీలతో సహా వేసిన ఘనత చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు. మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణి చేసి సన్నకారు రైతులను ఆదుకున్నాంమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల కాలంలో అమలు చేసిన అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, మత్స్యకార భరోసా, స్త్రీశక్తి తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని గ్రామీణ ప్రాంత రోడ్ల దుస్థితికి నేటికీ ఎంతో మార్పు వుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక కాగులపాడు గ్రామంలో 50 లక్షల 70 వేల రూపాయలతో తాగునీరు, రోడ్లు, హాస్పిటల్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భముగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. 2 కోట్ల రూపాయలతో కాగులపాడు జొన్నవాడ లింక్ రోడ్డు మరియు కోవూరు కాలువ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రంతులయ్య బుచ్చి అగ్రికల్చరల్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంక్ డైరెక్టర్ మద్దసాని మాల్యాద్రి, టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, బత్తల హరికృష్ణ, కోడూరు కమలాకర్ రెడ్డి, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, స్థానిక నాయకులు ఎడెం ప్రసన్న కుమార్ రెడ్డి, రవి నాయుడు, ప్రతాప్ లతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని
# విజయవంతం చేయాలి

నాయుడుపేట, పెన్ పవర్, జనవరి 3 నాయుడుపేట పట్టణంలోని ఆదివారం గాంధీ పార్కు వద్ద నాయుడుపేట మండల హిందూ సమ్మేళన ఆహ్వాన సమితి,నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరుగునున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి, నిర్వహణ సమితి వారు ఒక ప్రకటనలో కోరారు. ఈనాడు యావత్ భారతదేశమంతటా హిందూ సమ్మేళన ఉత్సవాలను నిర్వహిస్తూ నాయుడుపేట పట్టణంలో హిందూ సమ్మేళన ఉత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయుడుపేట పట్టణంలోఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రము 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస మంగాపురం లోని శ్రీ వశిష్టాశ్రమ శ్రీలలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు పూజ్యపాద శ్రీ స్వస్వరూపానందగిరి స్వామి,న్యూ ఢిల్లీ లోని ఎన్ హెచ్ ఆర్ సి నెంబర్ భారతి లు ముఖ్య అతిథులుగా ప్రధాన వక్తగా జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి మావుదూరు సత్యనారాయణమూర్తి పాల్గొననున్నట్లు తెలియజేశారు. నాయుడుపేట చుట్టుపక్క మండలాల ప్రజలు హిందూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఆ ప్రకటనలో కోరారు.




## ఘనంగా వన్ని రెడ్డి నూతన
## సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ





శ్రీకాళహస్తి, పెన్ పవర్, జనవరి ,03 :2026 నూతన సంవత్సర పురస్కరించుకుని వన్నె రెడ్డి సేవా సంక్షేమం ఆధ్వర్యంలో శనివారం పొన్నాలమ్మ గుడి ఆవరణలో వన్నె రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రష్ హాస్పిటల్ అధినేత శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు ముందుగా గ్రామ దేవత అయిన పొన్నాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాటి పంటలు సమృద్ధిగా పండి రైతుల కు మంచి లాభాలు రావాలని తెలిపారు బీసీలు ఆర్థికంగా బలపడాలంటే రాజకీయాల్లోనూ చదువుల్లోనూ ముందుండాలని అన్నిటికంటే ముఖ్యంగా ఐక్యమత్యం గా ఉండాలని పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి వన్ని రెడ్డి పెద్దలు రత్నం రెడ్డి బుజ్జి రెడ్డి కిట్టు మేస్త్రి పెరుమాళ్ రెడ్డి టౌన్ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్ పూదురు శరత్ బాబు రెడ్డి తలపా దామోదర్ రెడ్డి తిరుమల్ రెడ్డి మధు రెడ్డి భరత్ రెడ్డి ముని కృష్ణారెడ్డి జీవీకే రెడ్డి సుధాకర్ రెడ్డి ముని రెడ్డి దొరబాబు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం ఘనంగా



బుచ్చిరెడ్డిపాళెం పెన్ పవర్ జనవరి 3.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని టోల్ ప్లాజా సమీపంలో 3-1-2026 తేదీన యన్ ఎస్ క్రియేషన్స్ బ్యానర్పై రూపొందుతున్న "టైగర్ నరసింహ" సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మొగుళ్లూరు వెంకట శేషయ్య , బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ పట్టణ అధ్యక్షుడు గుత్త శ్రీనివాసులు సీనియర్ నాయకుడు దుగ్గిశెట్టి హరినాథ్ , మయూరి ప్రభాకర్ గారు హాజరుకానున్నారు. ఈ సినిమాలో కళా హృదయాలు సేవా ట్రస్ట్ సభ్యులు చింతల ప్రసాద్ బాబు, జక్కవెంకటేశ్వరులు, ఒంగోలు రామ్మూర్తి, విజయ్ సాయి, మేనకూరు శ్రీనివాసులు రెడ్డి. శ్రీకరబాబు నటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయవంతం కావాలని పలువురు ఆకాంక్షించారు

## ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా వారి జయంతి వేడుకలు


బాపట్ల జిల్లా రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03, 3.1.26స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయం నందు శ్రీ బాబా వారి జయంతి వేడుకలు ఆలయం వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెల్లవారు జామున గం 5.లకు శ్రీ సత్య సాయి భజన మండలి భట్టిప్రోలు వారిచే ఆర్గనైజర్ మానేపల్లి సుబ్బారావు మరియు వారి భజన సభ్యులచే నగర సంకీర్తన,ఉదయం గం 8లకు పద్మావతి శ్రీనివాస భజన మండలి అధ్యక్షురాలు తూనుగుంట్ల చాముండేశ్వరి.. వీరాంజనేయులు దంపతులచే జ్యోతి ప్రజ్వలన,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్గుంటూరు జిల్లా గవర్నర్ నాగభూషణరావు.. కృష్ణకుమారి దంపతులచే శికరపతావిష్కరణ,గం 10 లకు బుర్లె కిరణ్ కుమార్,నంబూరు నాగభూషణం దంపతులచే ఏకాదశి ఉత్తరాభిషేకం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమము అధ్యక్షురాలు బుర్లె అరుణకుమారి, కార్యదర్శి కోట యశోద మరియు వారి సమాజ సభ్యులచే నారాయణ ఉపనిషత్,కైవల్యఉపనిషత్ మొదలగు అంశములపై ప్రవచనం జరిగింది. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు, కోశాధికారి బుర్లె కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి చెన్నగిరి పాపారావు,దేవస్థాన సలహా మండలి సభ్యులు బట్టు రమేష్ బాబు,బొలిశెట్టి శ్రీనివాసరావు,జవ్వాది వెంకటేశ్వరరావు, చుండూరు గోపాలకృష్ణ పూర్ణచంద్రరావు తదితరులు పర్యవేక్షించారు.






## ముగ్గురు యువకులపై
## కత్తితో దాడి!

-ఇద్దరి పరిస్థితి అత్యంత విషమం ?



పలమనేరు,పెన్ పవర్,జనవరి 03,అత్యంత ప్రశాంతంగా ఉన్న పలమనేరు పట్టణంలో ముగ్గురు యువకులపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన శనివారం కలకలం సృష్టించింది. పట్టణంలో ఓ రెడీమేడ్ బట్టల దుకాణం నిర్వహిస్తున్న భవంత్, శ్రీను,సన్నీ లపై ఓవ్యక్తి కత్తితో దాడిచేసి పారిపోయాడు. ఈ దాడికి గతంలో జరిగిన గోడవలే ముఖ్య కారణంగా తెలుస్తోంది. పట్టణంలో ఓ బట్టల దుకాణంలో చోటుచేసుకున్న వాగ్వాదం చివరికి కత్తితో దాడి చేసుకునే వరకూ వచ్చినట్లు తెలిసింది. పట్టణంలోని గంటావూరు సమీపంలో చిత్తూరు రహదారిపై ఈముగ్గురిపై దాడి చేసి ఆ యువకుడు పారిపోయాడు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు యువకులను స్థానికుల సహాయంతో పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన యువకులకు ఆసుపత్రి వైద్యులు ప్రధమ చికిత్స చేశారు. అయితే ఊపిరితిత్తుల లోకి దిగిన కత్తిపోట్లతో భవంత్ మరియు సన్నీ పరిస్థితి విషమంగా మారిన నేపథ్యంలో మరింత మెరుగైన చికిత్సకోసం ఈ ఇద్దరు యువకులను చిత్తూరుకు తరలించినట్లు తెలిసింది. ఈ సంఘటన పై పోలీసుల విచారణలో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## చాంపియన్ ఫార్మర్స్ కు సేంద్రీయ
## ఎరువులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 3.బుచ్చిరెడ్డి పాళెం మండల వ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ఎంపిక చేసిన 80 మంది రైతులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సేంద్రీయ ఎరువులను పంపిణి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం కాగులపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చిన రైతులను ఈ సందర్భంగా అభినందించారు. రసాయన ఎరువుల వినియోగం కారణంగా భూములు నిస్సారమైపోతున్నాయన్నారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి వున్న రైతులకు కూటమి ప్రభుత్వంప్రోత్సాహకాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు హామీ యిచ్చారు. చాంపియన్ ఫార్మర్స్ కు సోలార్ లైట్ ట్రాప్స్, బయో ఫెర్టిలైజర్స్, మరియు సహజ పద్ధతిలో తెగుళ్లను నివారించే వేప చెక్క తదితర ఇన్ పుట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి అనిత మరియు స్థానిక టిడిపి రైతు నాయకులు పాల్గొన్నారు.




## శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం జొన్నవాడ క్షేత్రము,

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 3.ప్రముఖ పుణ్యక్షేత్రం జొన్నవాడ లో వేంచేసియున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి జన్మ నక్షత్రం "ఆరుద్ర" సందర్భంగా శనివారం శ్రీ శివకామ సుందరి సమేత శ్రీ తాండవేశ్వర స్వామి వార్లు గా గ్రామోత్సవం లో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ స్వామి వారి రుద్రపాదుకులకు (శఠారి) పంచామృత అభిషేకములు, సహస్రనామార్చన పూజలు దేవస్థాన అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి శ్రీ స్వామి వారి శఠారి ఆశీర్వచనం, పంచామృత ప్రసాదం భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి గారు, కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి గారు, పాలక మండలి సభ్యులు శ్రీ నక్కల శివకృష్ణ గారు, శ్రీ తిరువాయిపాటి నందకుమార్ గారు, శ్రీమతి పెన్నత్తురు సుమలత గారు, శ్రీమతి జొన్నలగడ్డ వరలక్ష్మి పాలూరు చాముండేశ్వరి , శ్రీ కీలుకుప్ప శ్రీనివాసులు , శ్రీమతి సురాయపాలెం ప్రత్యూష ముంగర సుధాకర్, శ్రీమతి రామాయణం సుధారాణి శ్రీమతి కొల్లపూడి శారద గారు, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు. తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్ మరియు ధర్మకర్త మండల సభ్యులుఅర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డిసహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి



# భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కీలక నిర్ణయాలు:

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**



,పెన్ పవర్,జనవరి 03,జనవరి 3భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, వాటిని క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భూసమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో కలిసి రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధి విధానాలను జారీ చేసిందన్నారు. ఈ విధానాల అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి బాధ్యతలను అధికారులకు కేటాయించినట్లు తెలిపారు.భూసమస్యల పరిష్కారానికి అధికారుల వారీగా కేటాయించిన బాధ్యతలు

**1)జిల్లా కలెక్టర్ :** నిషేధిత భూముల జాబితాలో భూములను చేర్చడం

**2)జాయింట్ కలెక్టర్ :** ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్పు,22–ఏ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన భూములపై ఆర్డీఓ ఉత్తర్వులపై 30 రోజులలో అప్పీల్ పరిష్కారం

**3) ఆర్డీఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి) :** భూ వర్గీకరణ మార్పులు,22–ఏ నిషేధిత భూముల జాబితా నుండి భూముల తొలగింపు,డిస్ప్యూట్ రిజిస్టర్‌లో చేర్పులు / తొలగింపులు,రీసర్వే పూర్తైన గ్రామాల్లో సవరణలు(విస్తీర్ణ సవరణలు, సర్వే రికార్డుల మార్పులు, పట్టాదారు పేరు మార్పు, భూ వర్గీకరణ మార్పులు)

**4)తహశీల్దార్ :**,కోర్టు ఉత్తర్వుల అమలు,సర్వే నంబర్ల చేర్పులు, మార్పులు,నోషనల్ ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు,జీరో ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు,డూప్లికేట్ సర్వే నంబర్ల తొలగింపు,ఇక భూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేందుకు జివిఎస్డబ్ల్యూఎస్ (+ూబొ) ద్వారా ఐదు కొత్త రెవెన్యూ సేవలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ,గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్న కొత్త రెవెన్యూ సేవలు,కోర్టు ఉత్తర్వుల ఆధారంగా మ్యుటేషన్,2000 సంవత్సరానికి ముందు నమోదైన లావాదేవీలకు మ్యుటేషన్,అసైన్డ్ భూముల వారసులకు (ఇతర వారసత్వంతో పాటు) మ్యుటేషన్,తప్పిపోయిన / నకిలీ సర్వే నంబర్లను చేర్చడం లేదా తొలగించడం,ఒక పట్టాదారుడికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ఉన్న చోట ఖాతాల తొలగింపు, అలాగే మరణించిన వ్యక్తుల భూములను చట్టబద్ధంగా నమోదు చేసి అనవసర ఖాతాల తొలగింపు.భూసమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువుల్లో సమస్యలు పరిష్కరించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# బోటు దగ్ధమైన సంఘటనలో గాయపడి గవర్నమెంట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగబాబు..

బాపట్ల జిల్లా రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03,.నిజాంపట్నం హార్బర్ లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల బోటు మొత్తం తగలబడడం జరిగింది . శనివారం జరిగినఈ ప్రమాదం లో బోటులో ఉన్న ఒక వర్కర్ కి పూర్తిగా శరీరం గాయాలు కావటం జరిగినది . బోటు యజమాని కి సుమారుగా 40,లక్షలు నష్టం వాటిల్లింది. విషయం తెలిసిన వెంటనే రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఏపీ రాష్ట్ర ఫిషర్ మాన్ , కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ కోప నాతి నాగబాబు వెంటనే. స్పందించి నిజాంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి గుంటూరు జి జి హెచ్ హాస్పిటల్ కు. మెరుగైన వైద్యం కోసం తరలించ వల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది తర్వాత బాపట్ల జిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ను కలిసి నష్ట పరిహారం అందేలా చూడాలని నాగబాబు కోరారు. ఇందుకు ఆయన స్పందించారు..



# వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం




బాపట్ల జిల్లా.. రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03, నూతనంగా వాసవి క్లబ్ కమిటీ బాధ్యతల ను చేపట్టిన ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు, వాసవి క్లబ్ పురోభివృద్ధికి కృషిచేసి పరువురి మన్ననలను పొందాలని శ్రీ వాసవి కన్యకా అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు తోనుగుంట్ల సాయిబాబా సూచించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వాసవి క్లబ్ఇంటర్నేషనల్ వాసవి క్లబ్,వాసవి క్లబ్ కుబేర వనిత 2026 సంవత్సరానికి ఎన్నికైన నూతన కార్యవర్గ ప్రమాణస్వకారం జరిగింది. స్థానిక సాయి కృష్ణ కళావేదిక నందు జరిగిన ఈ సమావేశానికి వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు బూర్లే చంద్రశేఖర్ అధ్యక్ష వహించారు.నూతన ప్రెసిడెంట్ గా తూనుగుంట్ల నాగభూషణం,సెక్రటరీ గా చెన్న వెంకటేశ్వరావు, ట్రెసరేర్ గా మెంటా జగదీష్ లు,మహిళా క్లబ్ కుప్రెసిడెంట్ గా పెనుగొండ నాగరాజకుమారి,సెక్రటరి గా శిరం పద్మావతి,ట్రెజరర్ గా శిరం మాధురిలను జిల్లా నూతన గవర్నర్ నంబూరు నాగభూషణ రావు ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత క్లబ్ సభ్యులతో నంబూరు నాగభూషణరావు ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమం కు సత్యప్రసాద్, మురళీధర్,తమ్మన రమేష్ బాబు,చన్న వెంకట ఉమామహేశ్వరరావు, తూనుగుంట్ల శ్రీధర్, శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా, తూనుగుంట్ల ఈశ్వర్ బాబు,తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త,బూరెల రామ ప్రసాదు,మాజీ ప్రెసిడెంట్ లు మరియు క్లబ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రేపల్లెలో మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం విద్యుత్తు డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**- రేపల్లె పట్టణ అభివృద్ధి సంఘం కార్యదర్శి సివి మోహన్ రావు.**

రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03,ప్రతినిధి..03.01.26బాపట్ల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ కేంద్రములైన చీరాల, బాపట్లలో "మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయము విద్యుత్ డివిజనల్ కార్యాలయలు" కలవు. కానీ రేపల్లెలో రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఉన్నప్పటికీ, పై రెండు కార్యాలయములు ఈనాటి వరకు రేపల్లెలో ఏర్పాటు చేయలేదనిరేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి చావలి విజయ మోహన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందువలన, ప్రతి చిన్న పనికి, రేపల్లె మండలంలోని, లంకెవానిదిబ్బ నుండి, కొల్లూరు మండలంలోని లంక గ్రామాల నుండి, డైరెక్ట్ గా రైల్ సౌకర్యము లేనందున, బాపట్ల వెళ్ళుటకు కనీసము 70 నుండి 100 కిలో మీటర్లు, మూడు నుండి నాలుగు గంటలు బస్సు ప్రయాణము చేయుట వలన, రేపల్లె రెవెన్యూ డివిజన్ ప్రజలు, శారీరకముగా ఆర్థికంగా, మానసిఖముగా చాలా ఇబ్బందులు



పడుటయేగాక, "ఒక పని దినమును" కోల్పోవు చున్నారు. రేపల్లె రెవెన్యూ డివిజనల్ పరిధిలో అన్ని రకాల మోటార్ వాహనములు షుమారుగా 10,000 కలవు. వీటి యజమానులు, ముఖ్యముగా ఫిట్నెస్ సర్టిఫికెట్, వాహన వెరిఫికేషన్,. ఎల్ ఎల్ ఆర్..లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ ల కోసం బాపట్ల వెళ్లవలసి వస్తున్నది. అని మోహన్ రావు పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులలో తేడాలు వున్నా, విద్యుత్ సరఫరా నిలుపుదలచేసినా, మీటర్ ఆగిపోయినా, మీటర్ టెస్టింగ్ కోసము ఇతర చిన్న సమస్యలకుగూడా బాపట్ల వెళ్లవలసి వస్తున్నది. అని మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వము, ప్రజల అందుబాటులోనికి, ఆర్డీవో జిల్లా కేంద్రాలు, ఆర్డీవో ఆఫీసులు ఏర్పాటు చేసి, ప్రజలమన్నలను పొందుతున్నందున, రేపల్లెలో గూడా "మోటార్ వాహనాల తనఖి అధికారి కార్యాలయము రేపల్లె విద్యుత్ డివిజనల్ కార్యాలయములు ఏర్పాటు చేయించి, రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజల అసౌకర్యములను, కష్టాలను తొలగించ వలసినదిగా, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన విజ్ఞప్తి చేశారు..

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ ..

**-రాజీ పడదగిన కేసులు సత్వరమే పరిష్కారం....**

**- రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల .**

రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు మార్చి 14వ తేదీ రెండో శనివారం నాడు రేపల్లె న్యాయస్థానం నందు జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్... కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల తెలిపారు శనివారం రేపల్లె న్యాయస్థానం భవనం నందు రేపల్లె పట్టణ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సివిల్ క్రిమినల్ ఫ్రీ లిటిగేషన్ కేసులు.. రాజీ పడదగిన పరిష్కారం కానీ కేసులను సంబంధిత పోలీసు అధికారులను అడిగి ఆయా పోలీస్ స్టేషన్లో వారీగా వివరాలు కేసులు పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ అదాలత్ నందు చేయవలసిన కేసులు సత్వరమే రాజీ మార్గం ద్వారా అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందని కక్షిదారులకు ఈ విషయాలు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది తెలియజేసి మరిన్ని కేసులు సత్వరం పరిష్కారం అయ్యే విధంగా సహకరించాలని సూచించారు ఈ సమావేశంలో రేపల్లె టౌన్ ఎస్ఐ రాజశేఖర్ చెరుకుపల్లి స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ గిరిధర్..కోర్టు కానిస్టేబుళు పాల్గొన్నారు..

# కేసన.నాగమల్లేశ్వరరావుకు ఘన నివాళులు.....

రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03,రోటరీ క్లబ్ ఆఫ్ రూరల్ మాజీ అధ్యక్షులు.. రిటైర్డ్ ఉపాధ్యాయుడు. రేపల్లె పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యుడు కేసన నాగమల్లేశ్వరరావు అకాల మృతి పట్ల రేపల్లె అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలుపుతూ ఘన నివాళులు అర్పించారు.. శనివారం స్థానిక వేద ట్యూషన్ సెంటర్ నందు దివంగత నాగమల్లేశ్వరరావు సంతాప సభ రేపల్లె పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సభకు అసోసియేషన్ అధ్యక్షులు జె. సుబ్బారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేసిన కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా రోటరీ క్లబ్ అధ్యక్షులుగా పలు సేవా కార్యక్రమాలు నాగమల్లేశ్వరరావు నిర్వహించారని ఘన నివాళులర్పించారు.. అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు చెన్ను నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ. స్వర్గీయ నాగమల్లేశ్వరరావు ఉపాధ్యాయుడిగా రిటైర్ అయినప్పటికీ ఖాళీగా ఉండకుండా స్వచ్ఛంద సంస్థల్లో పలు పదవులు నిర్వహించి సేవా కార్యక్రమాలు మరింతగా చేశారన్నారు అంతే కాకుండా పెన్షనర్ అసోసియేషన్ నందు సభ్యుడిగా ఉంటూ అసోసియేషన్కు తగు సూచనలు సలహాలు అందించే వారిని ఆయన సేవలను కొనియాడు తూ మాట్లాడారు.. స్వర్గీయ నాగమల్లేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజారత్నం కే శంకర్రావు ఎం రంగారావు కార్యదర్శి కే ఎల్ ఎన్ వి ప్రసాద్ రావు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

**-ఎస్టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను నాయకులతో కలిసి ఆవిష్కరణ చేసిన ఎంఈఓ-2 ఎం.ఆయుబ్ అహమ్మద్**

,పెన్ పవర్,జనవరి 03,ఆత్మకూరు:- షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం (ఎస్టిటిఎఫ్)–2026 నూతన క్యాలెండర్లను ఆత్మకూరు పట్టణంలోని, విద్యా వనరుల కేంద్రం(ఎం ఆర్ సి)లో శనివారం నాడు ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి–2 ఎం.అయూబ్ అహమ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ–2 ఎం. ఆయుబ్ అహ్మద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. అనంతరం ఆయనకు ఉపాధ్యాయులందరూ కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నాయక్, రాంబాలాజీ నాయక్, మురళీనాయక్, బాలాజీ నాయక్, శోభన్ బాబు నాయక్, శేఖర్ నాయక్, రాజానాయక్, పుల్లన్న, హనుమంతు నాయక్, ఈశ్వర్ నాయక్, శివ శంకర్ నాయక్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు నాయక్, పద్మలత, లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

**-. పట్టణ బిజెపి నాయకులు**

.. రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03, బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో శనివారం నాడు. ఇళ్ల స్థలాలురానీ మత్స్యకారులు యానాదులు కాలనీలో భారతీయ జనతా పార్టీ నాయకులు సందర్శించడం జరిగినది ఇక్కడ మత్స్యకారులకు 35 మందికి ఇళ్ల స్థలాలు రాలేదని చెప్పి భారతీయ జనతా పార్టీ నాయకులను.కలవడం జరిగింది యానాదులు 12 మందికి ఇళ్ల స్థలాలు రాలేదని భారతీయ జనతా పార్టీ నాయకులు దృష్టికి తీసుకొని రావడం జరిగింది ఈ విషయం మీద అధికారులు దృష్టికి కూటమి నాయకులు దృష్టికి తీసుకువచ్చి వాళ్ళకి న్యాయం జరిగేలా కృషి చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.భారతీయ జనతా పార్టీ నాయకులు పిన్ని సాంబశివరావు ఏమినేని డానియల్ బాబు సైకం రాజు గుమ్మడి సాంబశివరావు మొర్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**కోడుమూరులో జరిగిన సభలో పాల్గొన్న నలకదొడ్డి టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్**

,పెన్ పవర్,జనవరి 03, జనవరి 3రాష్ట్ర ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుందని అన్నారు.శనివారం కోడుమూరు నియోజకవర్గం పరిధిలో ఉల్లి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యకర్తల సభలో భాగంగా పత్తికొండ ఎమ్మెల్యే కెఈ.శ్యాంబాబు టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ లతో పాటు పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామానికి చెందిన టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హిజరై వారు మాట్లాడుతూ ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తుంది తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నిర్ణాత్మకమైన నిర్ణయం తీసుకొని రైతుల పట్ల ఆలోచించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పంపిణీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులు టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు నరసింహ చౌదరి రఘు శేఖర్.పులిశేఖర్, తదితరులు పాల్గొన్నారు



# బాలికల,మహిళల విద్యా విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే:

## -ప్రజాసంఘాల నాయకులు

,పెన్ పవర్,జనవరి 03పాములపాడు:- సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్, జి.ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు నాగంపల్లె వెంకటరెడ్డి, మేకల.సుధాకర్, రాజేష్, తదితర నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా అర్పించారు. సావిత్రి బాయి పూలే అమర్ రహే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, బీసీ సంఘం నాయకుడు జీ.సాయి కృష్ణ, సేవా భారతి( వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు-ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక చరిత్ర వ్యక్తిగా మాత్రమే కాకుండా వృత్తి నిబద్ధతకు మరియు సామాజిక బాధ్యత ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచిన విధానాన్ని మహిళా ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తీర్చిదిద్దుతూ సామాజిక బాధ్యతలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని శ్రద్ధగా చదివి లక్ష్యం ను ఆత్మవిశ్వాసమును ధైర్యమును స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో రాణించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే గారు స్త్రీ విద్య కోసం మహిళా హక్కుల కోసం దళితుల కోసం, శూద్రుల కోసం, వెనకబడిన వర్గాల కోసం భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో చేసిన కృషి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయి పూలే గారు భారతీయ సంఘసంస్కర్తగా ఉపాధ్యాయునిగా రచయిత్రగా మహిళా ఉపాధ్యాయులకు సమాజానికి మార్గదర్శకం కుల వ్యవస్థకు పితృస్వామానికి వ్యతిరేకంగా పోరాటం చేయటంలో బాధ్యతగా భావించి దంపతులైన సావిత్రిబాయి పూలే గారు మహాత్మ జ్యోతిరావు పూలే అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి, చరిత్రకే స్ఫూర్తిదాతలుగా నిలిచారు విద్య శక్తివంతమైన సాధనమని బాలికల విద్య కోసం సమాజంలో వ్యతిరేకత ఉన్న, అవమానాలు ఎదురైనా ధైర్యంగా ఆడపిల్లలు చదవాలని 1848 సంవత్సరంలో పూణేలో




పాఠశాలను స్థాపించి మరల ఇంకా 50 పాఠశాలలో స్థాపించారన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ సంఘాన్ని స్థాపించి మహిళా హక్కుల కోసం పోరాటం పోరాటం చేసి, మహిళా సాధికారతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు ప్లేగు వ్యాధి రోగులకు సేవలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాలలో రాణించి సామాజిక సేవలో మార్గదర్శకంగా నిలవాలని కోరారు.

---

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

,పెన్ పవర్,జనవరి 03 నంద్యాల, జనవరి 03 :- విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించి, పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలను చదివించి వారి అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై, రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలబెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన విధానంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అంతకుముందు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి రోజుల్లో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో ముందుండాలంటే సరైన ప్రణాళికతో పట్టుదలగా చదవాలని సూచించారు. నేర్చుకోవాలనే తపనతో పాటు



సానుకూల దృక్పథం కూడా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఏ అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను నిర్భయంగా ప్రశ్నించి తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలని, తద్వారా పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించవచ్చని అన్నారు. సబ్జెక్టులను యాంత్రికంగా కాకుండా వాటి సారాంశాన్ని లోతుగా అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలను పఠనం చేయడం ద్వారా ఉన్నత విద్యకు పునాది పడుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే జిల్లాలోని 281 పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అన్ని శాఖల అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే తనకు కేటాయించిన ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో అభ్యాసన పద్ధతులపై ముచ్చటించడం జరిగిందన్నారు.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు లోకేష్, షారా లను మోమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, పాఠశాల ప్రిన్సిపల్ పి.ఎన్. మల్లికార్జునప్పతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ ..

### -రాజీ పడదగిన కేసులు సత్వరమే పరిష్కారం....

### - రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల .

రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అధారిటీ వారి ఆదేశాల మేరకు మార్చి 14వ తేదీ రెండో శనివారం నాడు రేపల్లె న్యాయస్థానం నందు జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్... కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల తెలిపారు శనివారం రేపల్లె న్యాయస్థానం భవనం నందు రేపల్లె పట్టణ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సివిల్ క్రిమినల్ ప్రీ లిటిగేషన్ కేసులు.. రాజీ పడదగిన పరిష్కారం కానీ కేసులను సంబంధిత పోలీసు అధికారులను అడిగి ఆయా పోలీస్ స్టేషన్లో వారీగా వివరాలు కేసులు పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు.. ఈ అదాలత్ నందు చేయవలసిన కేసులు సత్వరమే రాజీ మార్గం ద్వారా అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుందని కక్షిదారులకు ఈ విషయాలు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది తెలియజేసి మరిన్ని కేసులు సత్వరం పరిష్కారం అయ్యే విధంగా సహకరించాలని సూచించారు ఈ సమావేశంలో రేపల్లె టౌన్ ఎస్ఐ రాజశేఖర్ చెరుకుపల్లి స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ గిరిధర్..కోర్టు కానిస్టేబుళు పాల్గొన్నారు..

# కేసన.నాగమల్లేశ్వరరావుకు ఘన నివాళులు.....

రేపల్లె ,పెన్ పవర్,జనవరి 03రోటరీ క్లబ్ ఆఫ్ రూరల్ మాజీ అధ్యక్షులు.. రిటైర్డ్ ఉపాధ్యాయుడు. రేపల్లె పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యుడు కేసన నాగమల్లేశ్వరరావు అకాల మృతి పట్ల రేపల్లె అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలుపుతూ ఘన నివాళులు అర్పించారు.. శనివారం స్థానిక వేద ట్యూషన్ సెంటర్ నందు దివంగత నాగమల్లేశ్వరరావు సంతాప సభ రేపల్లె పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సభకు అసోసియేషన్ అధ్యక్షులు జె. సుబ్బారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేసిన కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా రోటరీ క్లబ్ అధ్యక్షులుగా పలు సేవా కార్యక్రమాలు నాగమల్లేశ్వరరావు నిర్వహించారని ఘన నివాళులర్పించారు.. అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు చెన్ను నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ. స్వర్గీయ నాగమల్లేశ్వరరావు ఉపాధ్యాయుడిగా రిటైర్ అయినప్పటికీ ఖాళీగా ఉండకుండా స్వచ్ఛంద సంస్థల్లో పలు పదవులు నిర్వహించి సేవా కార్యక్రమాలు మరింతగా చేశారన్నారు అంతే కాకుండా పెన్షనర్ అసోసియేషన్ నందు సభ్యుడిగా ఉంటూ అసోసియేషన్కు తగు సూచనలు సలహాలు అందించే వారిని ఆయన సేవలను కొనియాడు తూ మాట్లాడారు.. స్వర్గీయ నాగమల్లేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజారత్నం కే శంకర్రావు ఎం రంగారావు కార్యదర్శి కే ఎల్ ఎన్ వి ప్రసాద్ రావు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే 195 జయంతిని ఘనంగా నిర్వహించిన రాయలసీమ మహిళ సంఘ్



**రాయలసీమ శకుంతల..** కోడుమూరు ,పెన్ పవర్,జనవరి 03

కర్నూలు పట్టణంలో బీసీ భవన్ నందు మరియు బిర్లా గేట్ సర్కిల్ లోజాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.అశోక్ నగర్ లో గల పట్టణ నిరాశ్రయులయ వసతి గృహ0 నందు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ రాష్ట్ర కార్యదర్శి,రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర లో జన్మించింది సావిత్రిబాయిపూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహనీయురాలు జ్యోతిరావు పూలే ఖుషి పట్ల ఏర్పడిన జ్వాల నే లినిశ్శబ్ద విప్లవం సావిత్రిబాయి అని వారు అన్నారు. అంతేగాక సావిత్రిబాయిపూలే శూద్ర అతిశూద్ర బాల బాలికల విద్యకు సర్వం త్యాగం చేసిన మహనీయురాలు, స్త్రీలు బాల్య వివాహాలు మరియు సతీసహగమనం ఆ రోజుల్లో ఎక్కువగా ఉండేవి వాటిని రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గమని కొనియాడారు భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమెను ప్రకటించడం జరిగింది 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వారు తెలిపారు.మహిళా ఉద్యమ మహోన్నత స్త్రీ మూర్తి సావిత్రి బాయిపూలే అని వారు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఈ రోజులు ఉపాధ్యాయుని దినోత్సవంగా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వహకురాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నాయకురాలు వివిధ కుల సంఘాల నాయకులు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు నిరాశ్రయ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

### -ఎస్టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను నాయకులతో

### కలిసి ఆవిష్కరణ చేసిన ఎంఈఓ-2 ఎం.ఆయుబ్ అహమ్మద్



,పెన్ పవర్,జనవరి 03ఆత్మకూరు:- షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం (ఎస్టిటిఎఫ్)-2026 నూతన క్యాలెండర్లను ఆత్మకూరు పట్టణంలోని, విద్యా వనరుల కేంద్రం(ఎం ఆర్ సి)లో శనివారం నాడు ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి-2 ఎం.అయూబ్ అహమ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 ఎం. ఆయుబ్ అహ్మద్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం,ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. అనంతరం ఆయనకు ఉపాధ్యాయులందరూ కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నాయక్, రాంబాలాజీ నాయక్, మురళీనాయక్, బాలాజీ నాయక్, శోభన్ బాబు నాయక్, శేఖర్ నాయక్, రాజానాయక్, పుల్లన్న, హనుమంతు నాయక్, ఈశ్వర్ నాయక్, శివ శంకర్ నాయక్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు నాయక్, పద్మలత, లక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్ స్టేటస్‌లో షేర్ చేస్తున్నారా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉదయం లేవగానే పలకరించే కాఫీ కప్పు దగ్గర మొదలుపెట్టి.. రాత్రి పడుకునే ముందు చూసే వెన్నెల దాకా, ప్రతి చిన్న విషయాన్ని వాట్సాప్ స్టేటస్‌లో పెట్టడం ఇప్పుడు ఒక ట్రెండ్‌గా మారింది. కొందరైతే ఏకంగా తమ వ్యక్తిగత గొడవలు, సంతోషాలు, చివరకు బాధను కూడా స్టేటస్‌ల రూపంలో ప్రపంచానికి చెప్పేస్తున్నారు. ఎప్పుడు లేచాం, ఎక్కడికి వెళుతున్నాం, ఏం ధరించాం, ఆఫీసులో జరిగే టింగ్స్ దగ్గర నుంచి ఇంట్లో చేసే వంటకాలు, చిన్న చిన్న పనుల వరకు ప్రతి దానిని వాట్సాప్ స్టేటస్‌లో పెట్టేస్తుంటారు చాలా మంది. ప్రతి విషయాన్ని అందులో పెట్టడం ప్రస్తుత కాలంలో ట్రెండ్‌గా చాలా మంది ఫీల్ అవుతుంటారు. అయితే, ఇలా ప్రతి విషయాన్ని ఇతరులతో పంచుకోవడం వెనుక ఒక బలమైన మానసిక కారణం ఉందని నిపుణులు చెబుతున్నారు. అసలు మనుషులు ఎందుకు ఇలా ప్రతిదీ పోస్ట్ చేయడానికి ఇష్టపడుతున్నారో తెలిస్తే ఆశ్చర్యపోతారు. సోషల్ డియా యుగంలో మనిషికి తోటివారి నుంచి లభించే 'గుర్తింపు' ఒక వ్యసనంలా మారింది. ఏదైనా పోస్ట్ చేసినప్పుడు దానికి వచ్చే రిప్లైలు, వ్యూస్ చూసి మన మెదడులో డొపమైన్ అనే రసాయనం విడుదలవుతుంది. ఇది మనకు ఒక రకమైన తక్షణ సంతోషాన్ని ఇస్తుంది. అందుకే చాలామంది తాము ఎంత సంతోషంగా ఉన్నామో లేదా ఎంత బాధలో ఉన్నామో ఇతరులు చూడాలని, దానిపై స్పందించాలని కోరుకుంటారు. ఈ అటెన్షన్ సీకింగ్ ప్రవర్తనే అతిగా పోస్ట్ చేయడానికి ప్రధాన కారణం. చాలామంది తమ మనసులోని భావాలను నేరుగా పంచుకోవడానికి సరైన వ్యక్తులు లేనప్పుడు వాట్సాప్‌ను ఒక వేదికగా ఎంచుకుంటారు. తమ బాధను ఒక స్టేటస్‌గా పెట్టడం వల్ల ఎవరో ఒకరు "ఏమైంది?" అని అడుగుతారనే చిన్న ఆశ వారిలో ఉంటుంది. అంటే, తమ ఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి ఇదొక డిజిటల్ ప్రయత్నం అన్నమాట. అయితే, ఈ అలవాటు మెల్లమెల్లగా మనశ్శాంతిని దూరం చేస్తుంది. ఇతరులు చూడలేదనో లేదా ఆశించిన స్పందన రాలేదనో మరింత కుంగిపోయే ప్రమాదం ఉంది. ప్రతి విషయాన్ని స్టేటస్‌లో పెట్టడం వల్ల వ్యక్తిగత జీవితం ఒక తెరిచిన పుస్తకంలా మారుతుంది. రు ఎక్కడ ఉన్నారు? ఎవరితో ఉన్నారు? ఏం తింటున్నారు? అనేది ఇతరులకు సులభంగా తెలిసిపోతుంది. దీనివల్ల సైబర్ నేరాలు పెరిగే అవకాశం ఉండటమే కాకుండా, పై ఇతరులకు ఒక రకమైన అభిప్రాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆఫీస్ సహచరులు లేదా బంధువుల మధ్య ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉంది. ప్రతి చిన్న గొడవను స్టేటస్‌లో పెట్టి పరోక్షంగా సెర్లు వేయడం వల్ల సంబంధాలు మరింత దెబ్బతింటాయి. జీవితాన్ని ఆస్వాదించడం

అంటే దాన్ని కెమెరాలో బంధించి స్టేటస్‌లో పెట్టడం కాదు, ఆ క్షణాన్ని మనస్ఫూర్తిగా అనుభవించడం. స్టేటస్‌లు పెట్టడం తప్పు కాదు, కానీ అది దైనందిన జీవితాన్ని శాసించే స్థాయికి వెళ్లకూడదు. ఫోన్ పక్కన పెట్టి ఎదురుగా ఉన్న మనుషులతో మాట్లాడటం, మనసు విప్పి చర్చించడం వల్ల కలిగే తృప్తి ఏ డిజిటల్ వ్యూస్‌లోనూ దొరకదు.

# ఆత్మహత్యలకు డిప్రెషన్ మాత్రమే కారణం కాదా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆత్మహత్య అనగానే సాధారణంగా అందరూ అది మానసిక ఒత్తిడి లేదా డిప్రెషన్ వల్ల జరిగిందని భావిస్తారు. లేదంటే సమాజం, కుటుంబ పరిస్థితులు అనేక కారణాలు ఉన్నాయని అనుకుంటారు. అయితే, సూసైడ్ చేసుకోవాలనే ఆలోచనల వెనుక ఉన్న షాకింగ్ నిజాన్ని తాజా పరిశోధనలు బయటపెట్టాయి. సాధారణంగా ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, వారు తీవ్రమైన మనస్తాపంలో ఉన్నారని లేదా డిప్రెషన్‌తో బాధపడుతున్నారని మనం అందరూ అనుకుంటాం. "అంత కష్టం ఏం వచ్చిందో" పాపం అని బాధపడతాం. కానీ, యూనివర్సిటీ ఆఫ్ ఉతా హెల్త్ పరిశోధకులు చేసిన తాజా అధ్యయనం ప్రకారం.. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన కేవలం మానసిక జబ్బుల వల్లే రాదని, దీనికి జన్యుపరమైన కారణాలు కూడా ఉండవచ్చని తేలింది. చాలా సందర్భాల్లో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తులకు ఎలాంటి మానసిక సమస్యలు ఉన్నట్లు రికార్డుల్లో ఉండదు. వారు అంతకుముందు ఎప్పుడూ డిప్రెషన్‌కు గురైనట్లు లేదా చికిత్స తీసుకున్నట్లు ఆధారాలు కనిపించవు. ఇలాంటి వారిపై పరిశోధకులు దృష్టిసారించారు. సుమారు 2,700 మందికి పైగా మరణించిన వ్యక్తుల జన్యువులను విశ్లేషించగా, ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూశాయి. మానసిక సమస్యలు ఉన్నవారిలో కనిపించే జన్యువుల కంటే, ఎలాంటి ముందస్తు

లక్షణాలు లేకుండా ఆత్మహత్య చేసుకున్న వారిలో జన్యువులు భిన్నంగా ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అంటే, ఆత్మహత్య చేసుకునే ప్రమాదం అనేది డిప్రెషన్, యాంగ్జైటీ లేదా పీటీఎస్‌డీ వంటి సమస్యలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా కూడా పని చేయవచ్చు. ఇప్పటివరకు ఆత్మహత్యలను నివారించడానికి కేవలం డిప్రెషన్ తగ్గించే మందులు లేదా కౌన్సెలింగ్‌పైనే వైద్యులు ఆధారపడుతున్నారు. అయితే, కొంతమందిలో జన్యుపరంగానే ఈ రిస్క్ ఉన్నప్పుడు, దాన్ని గుర్తించడానికి వేరే మార్గాలు వెతకాల్సి ఉంటుందని ఈ స్టడీ చెబుతోంది. ఈ జెనెటిక్ రిస్క్ ఫ్యాక్టర్లను ముందుగానే గుర్తిస్తే, భవిష్యత్తులో ప్రాణాలు కాపాడేందుకు కొత్త రకమైన చికిత్సలు మరియు పరీక్షలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఆత్మహత్య అనేది కేవలం ఒక వ్యక్తి బలహీనత కాదు. దాని వెనుక అంతుచిక్కని సైన్స్ దాగి ఉంది. ఈ కొత్త ఆవిష్కరణలు మానసిక ఆరోగ్య రంగంలో సరికొత్త మార్పులకు దారితీయవచ్చు.

# వాయు కాలుష్యంతో పుట్టబోయే బిడ్డ మెదడుపై కూడా ప్రభావం





**హైదరాబాద్ పెన్ పవర్:** వాయు కాలుష్యం కేవలం పెద్దలకే కాదు, గర్భంలో ఉన్న శిశువుల మెదడుపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గర్భిణులు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, బ్లాక్ కార్బన్ వంటి కణాలు బిడ్డ మెదడు ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి. ఐక్యూ తగ్గడం, ఆటిజం వంటి న్యూరో డెవలప్‌మెంటల్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కరోనా తర్వాత భారతదేశానికి ఎదురవుతున్న అతిపెద్ద ప్రమాదం వాయు కాలుష్యం అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల ఊపిరితిత్తుల సమస్యలే కాకుండా కళ్లు, గుండెతోపాటు మొత్తం శరీరానికి పెను ప్రమాదంగా మారుతుందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రంగా వాయు కాలుష్యం మన భారతదేశాన్ని ఇబ్బంది పెడుతుందని పరిశోధకులు అంటున్నారు. ఢిల్లీ ఆస్పత్రిలో 20 నుంచి 30% వరకు ఊపిరితిత్తుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేషెంట్లే ఎక్కువగా ఉన్నారని లెక్కలు చెబుతుండటం.. దీనికి నిదర్శనంగా చెబుతున్నారు. అయితే.. ఈ వాయు కాలుష్యం వల్ల భూమిపైన జీవిస్తున్న మనకే కాకుండా.. భూమిపై అడుగు పెట్టబోయే పుట్టబోయే బిడ్డ మెదడును కూడా దెబ్బతీస్తుందని తాజా రిపోర్ట్స్ చెబుతున్నాయి. గర్భంతో ఉన్న మహిళలు వాయు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, ఫైన్ పార్టీకులేట్ మేటర్ బ్లాక్ కార్బన్ వంటి కాలుష్యాలు గర్భంలో ఉన్న శిశువు మెదడుకు ప్రమాదంగా మారాయి. గర్భధారణ సమయంలో హెయిర్ పొల్యూషన్ బారిన మహిళలు పడడం వల్ల అభివృద్ధి చెందుతున్న శిశువు మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని లాండ్ సెట్ ప్లానిటరీ హెల్త్ జర్నల్ లో పబ్లిష్ అయిన ఒక అధ్యయనం పేర్కొంది. రెండు లేదా మూడు నెలల ప్రెగ్నెన్సీ సమయంలో ఈ ప్రభావం అధికంగా ఉండవచ్చని తెలిపింది. బార్సిలోనా లైఫ్ స్టడీ కోహట్ ఆధారంగా 754 గర్భిణీలపై వాయు కాలుష్య ప్రభావాలను పరిశోధకులు స్టడీ చేయగా స్పెషలైజ్డ్ అల్ట్రాసౌండ్ ద్వారా ఫీటల్ బ్రెయిన్ స్ట్రక్చర్లను విశ్లేషించారు. గర్భిణీ స్త్రీ వాయు కాలుష్యానికి గురైనప్పుడు నైట్రోజన్ డయాక్సైడ్, ఫైన్ పార్టీక్యులేట్ మ్యాటర్, బ్లాక్ కార్బన్ వంటి కాలుష్యాలు శిశువు మెదడుపై ప్రభావం చూపుతాయని వైద్యులు అంటున్నారు. గర్భిణీ స్త్రీ వాయు కాలుష్యం ప్రభావానికి గురైతే బిడ్డ మెదడు అభివృద్ధిపై ప్రభావంతో పాటు పుట్టిన తర్వాత ఐక్యూ లెవెల్ తగ్గే ప్రమాదం ఉందని వైద్యులు అంటున్నారు. దీంతోపాటు ఆటిజం వంటి న్యూరో డెవలప్మెంటల్ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు డాక్టర్ జి.లతా ఎంబిబిఎస్, ఎండి.. వాయు కాలుష్యం వల్ల గర్భిణీ స్త్రీ ముందస్తు ప్రసవం అయ్యే ప్రమాదంతో పాటు ఆ సమయంలో పుట్టిన బిడ్డ మెదడు పూర్తిగా అభివృద్ధి కాకపోవడం.. అలాగే.. పలు అనారోగ్య సమస్యలు పెంచే అవకాశం ఉందని అంటున్నారు. వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ఆ ప్రాంతాన్ని పూర్తిగా అవాయిడ్ చేస్తే.. కొంత బెటర్ అని వైద్యులు సూచిస్తున్నారు.

# పాప్‌కార్న్‌ను ఇలా తిన్నారనుకోండి!




**హైదరాబాద్ పెన్ పవర్:** పాప్‌కార్న్‌ను సరైన పద్ధతిలో తినకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. పాప్‌కార్న్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని.. అది జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని.. కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుందన్నారు. పాప్‌కార్న్.. పిల్లల నుంచి పెద్దల వరకు ఇష్టపడి తినే స్నాక్. సరైన పద్ధతిలో దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని.. అలాగే మార్కెట్‌లో దొరికే వివిధ రకాల ఫ్లేవర్డ్ పాప్‌కార్న్‌ల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అవి ఆరోగ్యానికి హానికరం అని చెప్పారు. పోషకాహార నిపుణుల ఇలా అన్నారు.. ఎలాంటి కృత్రిమ రుచులు, అధిక ఉప్పు లేదా వెన్న లేని సాదా పాప్‌కార్న్ మన శరీరానికి ముఖ్యమైన పోషకాలు అందిస్తుంది. పాప్‌కార్న్‌లో ఉండే అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రేగు కదలికలను పెంచి, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. పాప్‌కార్న్‌లో ఉండే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్(ఒఆఒ) స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది, హృదయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అటు ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో దోహదపడుతుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది ఒక చక్కటి స్నాక్‌గా ఉపయోగపడుతుంది. పాప్‌కార్న్‌లో పాలీఫినాల్స్ లాంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్‌ను నశింపజేసేలా చేస్తాయి. తద్వారా క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. యాంటీఆక్సిడెంట్ల సమృద్ధి వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది చర్మం ముడతలు పడటం, అల్జీమర్స్, జుట్టు రాలడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. పాప్‌కార్న్‌లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. దీని వల్ల శరీర బరువు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి స్నాక్. పాప్‌కార్న్ సహజంగా గ్లూటెన్ రహితమైనది. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు లేదా గ్లూటెన్ రహిత ఆహారాన్ని ఇష్టపడేవారికి ఇది మంచి ఆప్షన్.

# చికెన్, మటన్ లివర్ ఏది డేంజర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** చికెన్, మటన్ లివర్ రెండూ పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారాలు. అయితే, వీటిలో ఇనుము, విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, కొందరికి ఆరోగ్యపరమైన సమస్యలను తెచ్చిపెడతాయి. కిడ్నీలో రాళ్లు, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్నవారు, గర్భిణీ స్త్రీలు వీటిని తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. నాన్ వెజ్ ప్రియులకు వారానికి ఒక రోజు మాంసం తినే అలవాటు సర్వసాధారణం. ఈ క్రమంలోనే చికెన్ లివర్, మటన్ లివర్‌లను ఎక్కువగా తింటుంటారు. ఈ రెండు ఆహార పదార్థాలలో అనేక పోషకాలు దాగున్నాయి. అందుకే మాంసాహారం ఇష్టపడే చాలామంది చికెన్, మటన్ లివర్‌ను ఇష్టంగా తింటారు. అయితే, వీటిలో ఆరోగ్యానికి ఏది మంచిది, ఎవరు వీటిని తినకూడదు అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందామా.. చికెన్ లివర్ తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. చికెన్ లివర్‌లో ఐరన్, సెలీనియం, విటమిన్ ఏ, బీ12, ఫోలేట్, ప్రొటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఉండే సెలీనియం క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది. అదనంగా, విటమిన్ ఏ, బీ12 కంటి ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడుతుంది. ఉడికించిన చికెన్ లివర్‌ను మితంగా తినడం వల్ల శరీర కొవ్వు తగ్గుతుందని చెబుతుంటారు. మటన్ లివర్ విషయానికి వస్తే.. చాలామంది చికెన్ లివర్ కంటే మటన్ లివర్ తినడానికి ఎక్కువ ఇష్టపడతారు. మటన్ లివర్‌లో విటమిన్లు ఏ, డీ, బీ12, జింక్, పొటాషియం, కాపర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారికి మటన్ లివర్ ఒక మంచి ఆహారం అని చెప్పొచ్చు. ఇది రక్త స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బీ12 శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తుంది. అయితే ఇన్ని పోషకాలు ఉన్న చికెన్, మటన్ లివర్‌ను కొందరు తినకూడదు. అలా తింటే లేనిపోని అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు, గుండె జబ్బులతో బాధపడుతున్నవారు, గర్భిణీ స్త్రీలు చికెన్ లేదా మటన్ లివర్‌ను తినకూడదు. ఈ వ్యక్తులు తినడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయి.

# గుండెపోటు లక్షణాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ అనేవి ఆకస్మిక మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, గుండెపోటు రావడానికి ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించి ముందుగా జాగ్రత్త పడితే ప్రాణాలను కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన గుండెపోటుకు 10 నుంచి 15 నిమిషాల ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రభావితం చేస్తున్న తీవ్రమైన వ్యాధి. చాలా సందర్భాల్లో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు పోతున్నాయి. మరికొందరైతే ఉన్నస్థలంలోనే కుప్పకూలిపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ అనేవి ఇప్పుడు మనిషికి ప్రాణాంతకంగా మారాయి. అయితే, గుండెపోటుకు ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించి జాగ్రత్త పడితే ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే శ్యామ్ బిహారీ లాల్ గుండెపోటుతో మరణించారు. ఆస్పత్రికి తరలించి చికిత్స అందించేలోపే ఆయన తుదిశ్వాస విడిచారు. అయితే, గుండెపోటుకు ముందు కనిపించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వల్లే ఆయన కొంత ముందుగా ఆస్పత్రికి రాలేకపోయారని, దీంతో తాము ఆయన ప్రాణాలు కాపాడలేకపోయామని వైద్యులు వెల్లడించారు. బిహారీ లాల్‌కు అకస్మాత్తుగా ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చింది. అయితే, ఆయన దాన్ని తేలికగా తీసుకున్నారు. అందుకే ఆయన త్వరగా ఆస్పత్రికి రాలేదు. పరిస్థితి విషమించిన తర్వాత ఆస్పత్రిలో చేరారని, కొంత సమయానికే ఆయన మరణించారని వైద్య నివేదికలు పేర్కొన్నాయి. వైద్యుల ప్రకారం.. ప్రతి వ్యక్తికి గుండెపోటుకు ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో ఆ లక్షణాలు 10 నుంచి 15 నిమిషాల ముందుగానే కనిపిస్తాయి. మరికొందరిలో 4-5 గంటల్లో కనిపిస్తాయి. గుండెలోని అడ్డంకులు రక్తం సరిగ్గా పంపింగ్ కాకుండా నిరోధిస్తున్నాయనడానికి ఇదొక హెచ్చరిక సంకేతం. ఈ పంపింగ్ సమస్య వచ్చిన వెంటనే ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఛాతినొప్పి గుండెపోటుకు ప్రధాన సంకేతం. దీన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కావచ్చు. తీవ్రమైన ఛాతీ నొప్పిని విస్మరించకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# వైట్ డ్రెస్‌లో ఫారియా మాయ



'జాతిరత్నాలు' సినిమాతో 'చిట్టి'గా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకున్న పొడుగు కాళ్ళ సుందరి ఫారియా అబ్దుల్లా. తన హైట్, గ్లామర్‌తో ఇండస్ట్రీలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, వెండితెరపై కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ యాక్టివ్‌గా ఉంటారు. 2026 న్యూ ఇయర్ సందర్భంగా ఈ బ్యూటీ షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఈ లేటెస్ట్ ఫొటోషూట్?లో ఫారియా క్రీమ్ వైట్ కలర్ ఆఫ్ షోల్డర్ డిజైనర్ డ్రెస్?లో మెరిసిపోతున్నారు. ఈ డ్రెస్ కింది భాగంలో నలుపు రంగుతో వేసిన స్కెచ్ ఆర్ట్ డిజైన్ చాలా కొత్తగా, ఆర్టిస్టిక్?గా ఉంది. మోకాళ్ళ వరకు ఉండే ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌లో ఆమె లుక్ చాలా క్లాసీగా, అంతే స్టైలిష్‌గా కనిపిస్తోంది. స్టైలింగ్ విషయంలో ఫారియా ఎప్పుడూ కొత్తదనం చూపిస్తారు.ఈ లుక్?లో చెవులకు పెద్ద సైజు ముత్యాల కమ్మలు ధరించి రాయల్ లుక్?ను సొంతం చేసుకున్నారు. జుట్టును సగం పైకి కట్టి మిగిలిన కురులను భుజాలపైకి వదిలేసి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి. డ్రెస్?పై ఉన్న బ్లాక్ ప్రింట్‌కు మ్యాచింగ్?గా నల్లటి పాయింటెడ్ హీల్స్ ధరించి పర్‌ఫెక్ట్‌గా రెడీ అయ్యారు. ఫారియా కెరీర్ విషయానికి వస్తే, 2025 ఆమెకు అంతగా కలిసి రాలేదనే చెప్పాలి. 'మత్తు వదలరా 2', 'గుర్రం పాపిరెడ్డి' వంటి సినిమాల్లో నటించినా, అవి ఆమె కెరీర్ గ్రాఫ్‌ను పెంచలేకపోయాయి.సినిమాలైతే వచ్చాయి కానీ, స్టార్ హీరోయిన్ రేంజ్?ను మాత్రం అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆమె చేతిలో చెప్పుకోదగ్గ భారీ ప్రాజెక్టులేవీ లేవు. అయితే, 2026లో మాత్రం గట్టిగా కొట్టాలనే కసి ఆమెలో కనిపిస్తోంది. "హ్యాపీ న్యూ ఇయర్ మై ఫ్యామిలీ.. 2026లో దుమ్మురేపుదాం" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఆమె ఆత్మవిశ్వాసాన్ని చూపిస్తోంది. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా తన గ్లామర్, టాలెంట్?తో ఫారియా ఈ ఏడాదైనా సాలిడ్ బ్రేక్ అందుకుంటుందేమో చూడాలి. ఆమెలోని ఈ కొత్త ఎనర్జీ చూస్తుంటే కచ్చితంగా బౌన్స్ బ్యాక్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# గందరగోళంలోకి నెట్టేసిన శ్రద్ధా

-సాహో- చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన నటి శ్రద్ధా కపూర్. తనదైన అందం, నట ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీని ఆరాధించని బోయ్స్ లేరంటే అతిశయోక్తి కాదు. శ్రద్ధా ఇటీవల స్త్రీ2 లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. హారర్ సినిమాలో శ్రద్ధా నటనకు మంచి మార్కులే పడ్డాయి. తదుపరి క్రిష్ 4లోను శ్రద్ధా కపూర్ నటించనుంది. ఇక శ్రద్ధా నిరంతర ఇన్ స్టా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. ఈ భామ తాజాగా పింక్ ఫ్రాక్ ధరించిన ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, దాంతో పాటే ఒక కొటేషన్ కూడా ఇచ్చింది. --గులాబ్ అంటే గులాబీ, గులాబీలు ఎరుపు, ఎరుపు అంటే లాల్, కానీ గులాబీ అంటే పింక్? సరైన గందరగోళం-- అని ఒక కవితను రాసింది. అయితే ఈ కవిత్వం పాఠకుల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టింది. శ్రద్ధాను సోషల్ మీడియాల్లో అనుసరిస్తున్న లక్షలాది మంది కన్ఫ్యూజన్ లోకి వెళ్లిపోయారు. ఈ రంగు-పద విరుద్ధతను హైలైట్ చేసిన విధానం ఆకర్షణీయంగా ఉన్నా, శ్రద్ధా లోతైన పరిభాషను అర్థం చేసుకోవడం కుర్రాళ్ల వల్ల కాలేదు. -గులాబ్- అనే పువ్వుకు మూలం రోజ్. చాలా గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి... అని కూడా ఇందులో వివరంగా ఉంది. అయితే శ్రద్ధా విసిరిన పజిల్‌ను పూరించడానికి ప్రయత్నించిన అభిమానులు ఇంకా కన్ఫ్యూజన్ లోనే ఉన్నారు. శ్రద్ధా 9.3 కోట్ల మంది ఫాలోవర్లతో భారతీయ చిత్రపరిశ్రమలో క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది. ఈ పోస్ట్ చేసిన మొదటి 60 నిమిషాల్లోనే 10,000 కంటే ఎక్కువ కామెంట్లు వినిపించాయి.ఈ పోస్ట్ కి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ ఛమత్కారంగా స్పందించారు. శ్రద్ధ మాత్రమే భాషా సంక్షోభాన్ని ఇంత సౌందర్యంగా కనిపించేలా చేయగలదు! అని ఒకరు రాసారు. చాలామంది ఆమె -స్త్రీ- వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. గులాబీ-గులాబీ తర్కం కంటే ఓ -స్త్రీ- రహస్యాన్ని కనుగొనడం సులభం అని కొందరు సరదాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి శ్రద్ధా ఫజిల్ తాలూకా గందరగోళం నుంచి బయటపడటం ఎవరి వల్లా కాలేదు!



# నీ అవసరం జట్టుకు లేదు.. తప్పించడానికి కారణం లేకున్నా సీనియర్‌పై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డేల్లో అద్భుత గణాంకాలు.. పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నానని నిరూపించుకున్నాడు.. ఫామ్ లేదంటే డొమెస్టిక్ క్రికెట్ లో సత్తా చాటాడు.. జట్టులో సీనియర్ పేసర్.. బోలెడంత అనుభవం.. టీమిండియాలో ఖచ్చితంగా ఉండడానికి అర్హుడు. అయినప్పటికీ న్యూజిలాండ్ తో జరగబోయే వన్డే సిరీస్ కు ఎంపిక చేయలేదు. ఇవన్నీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ గురించి చెబుతున్న మాటలు. టీమిండియా ఫాస్ట్ బౌలర్ గా భారత జట్టులో తన మార్క్ వేసిన వేసిన షమీకి ప్రస్తుతం కష్టకాలం నడుస్తోంది. షమీ ఎంత బాగా బౌలింగ్ చేసినా సెలక్టర్లు భారత జట్టుకు తన అవసరం లేదని చెప్పేస్తున్నారు.బుమ్రాకు రెస్ట్ ఇవ్వడం.. అదే సమయంలో విజయ్ హజారే ట్రోఫీలు షమీ సత్తా చాటడంతో ఈ స్టార్ బౌలర్ రీ ఎంట్రీ ఖాయమనుకున్నారు. అయితే సెలక్టర్లు షమీకి మరోసారి మొండి చెయ్యి చూపించారు. మరోవైపు సిరాజ్ ను సెలక్ట్ చేసినా షమీకి మాత్రం చెక్ పెట్టారు. షమీని ఎంపిక చేయకపోవడానికి కారణం కూడా లేదు. బహుశా 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల్లో ఈ బెంగాల్ పేసర్ లేకపోవచ్చు. 35 ఏళ్ళ షమీ ఎప్పుడు గాయపడతాడో తెలియదు. ఫిట్ నెస్ కాపాడుకొని 2027 వన్డే వరల్డ్ కప్ వరకు కొనసాగడం కష్టమే. దీంతో షమీని సెలక్టర్లు పక్కనే పెట్టేస్తున్నారు.

**ఐపీఎల్ లో ఘోరంగా విఫలం:**

వాస్తవానికి ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడం షమీ కెరీర్ పై ప్రతికూల ప్రభావం చూపించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున 9 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అప్పటికే ఫిట్‌నెస్, ఫామ్ తో ఇబ్బందిపడిన షమీకి ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు చోటు దక్కలేదు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఏ సిరీస్ లోనూ ఇండియా ఏ జట్టులో స్థానం దక్కలేదు. ఆ తర్వాత ముగిసిన దులీప్ ట్రోఫీలోనూ కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకొని నిరాశపరిచాడు. ఓవరాల్ గా షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది.

**చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ:**

35 ఏళ్ల షమీ ఐపీఎల్ లో పేలవ ప్రదర్శన తర్వాత గాయపడ్డాడు. ఆ తర్వాత పూర్తి ఫిట్ నెస్ సాధించి రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. నాలుగు మ్యాచ్ ల్లో 20 వికెట్లు పడగొట్టి ఫామ్ లోకి వచ్చాడు. ఆ తర్వాత టీ20 ఫార్మట్ లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ రాణించాడు. ఏడు మ్యాచ్‌ల్లో 14.93 సగటుతో 16 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

**న్యూజిలాండ్ తో సిరీస్ కు భారత వన్డే జట్టు**

శుభమాన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్

# కేకేఆర్ నుంచి ముస్తాఫిజుర్ ఔట్.. అధికారికంగా ప్రకటించిన కోల్‌కతా నైట్ రైడర్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి రిలీజ్ చేసింది. ఈ మేరకు శనివారం (జనవరి 3) కేకేఆర్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌కు ముందు బంగ్లాదేశ్ ప్లేయర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను జట్టు నుంచి తప్పించాలని బీసీసీఐ ఆదేశించింది. బీసీసీఐ ఆదేశం మేరకు అతడిని స్క్వాడ్ నుంచి రిలీజ్ చేశాం. ఐపీఎల్ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకుంటాం" అని కేకేఆర్ ప్రకటనలో పేర్కొంది. ముస్తాఫిజుర్ స్థానంలో రిచర్డ్ గ్లీసన్, ఫజల్హాక్ ఫారూఖీ, స్పెన్సర్ జాన్సన్ ఈ ముగ్గురిలో ఒకరిని జట్టులోకి తీసుకోవాలని భావిస్తోన్నట్లు సమాచారం.

అసలు ఏం జరిగిందంటే..?కోల్శ్రీకత్తా నైట్శ్రీరైడర్స్ టీం నుంచి బంగ్లాదేశ్ స్టార్ ముస్తఫిజుర్ రెహ్మాన్శ్రీను రిలీజ్ చేయాలని కేకేఆర్ యాజమాన్యాన్ని బీసీసీఐ ఆదేశించింది. ఇటీవల భారత పొరుగు దేశంలో బంగ్లాదేశ్శ్రీలో హిందువులపై అఘాయిత్యాలు పెరిగిపోవడంతో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ



పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెటర్శ్రీకు ఐపీఎల్శ్రీలో ఆడేందుకు అనుమతి ఇవ్వడం సమంజసం కాదని భావించి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

ముస్తాఫిజుర్ రెహ్మాన్శ్రీను వదిలేసుకున్న క్రమంలో రీప్లేస్శ్రీమెంట్‌కు కేకేఆర్‌కు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. 2026 ఐపీఎల్ సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో ఆక్షన్‌లో నిలిచిన ముస్తఫిజుర్శ్రీను 9.20 కోట్లకు కేకేఆర్ జట్టు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మంచి ఫామ్‌లో ఉండటంతో ముస్తాఫిజుర్ కోసం చెన్నై, ఢిల్లీ జట్లతో పోటీ పడి మరీ కేకేఆర్ దక్కించుకుంది. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన బంగ్లా ప్లేయర్ గా ముస్తాఫిజుర్ నిలిచాడు. కానీ ఇరుదేశాల మధ్య చోటు చేసుకున్న పరిస్థితుల వల్ల అతడికి 2026 సీజన్ ఐపీఎల్ ఆడే అవకాశం లేకుండా పోయింది.

# ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీజ్ చేసిన KKR.. రూ. 9.20 కోట్లు వాపసు వస్తుందా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ ను రూ.9.20 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి రిలీజ్ చేసింది. ఈ మేరకు శనివారం (జనవరి 3) కేకేఆర్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్శ్రీలో హిందువులపై అఘాయిత్యాలు పేట్రేగిపోవడంతో భారత్, బంగ్లాదేశ్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ బంగ్లా పేసర్ ను రిలీజ్ చేయాలని కేకేఆర్ యాజమాన్యాన్ని బీసీసీఐ ఆదేశించింది. ఈ కారణంగా ఈ బంగ్లా పేసర్ ను కేకేఆర్ రిలీజ్ చేసింది. ముస్తాఫిజుర్ ను రిలీజ్ చేయడంతో ఇప్పుడు అతని కోసం ఖర్చు చేసిన డబ్బు మొత్తం 9.20 కోట్ల పూర్తి వాపసును పొందే అవకాశం ఉందని లీగ్ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ రూల్స్ ప్రకారం దౌత్యపరమైన లేదా భద్రతాపరమైన కారణాల వల్ల ఒక ఆటగాడిని జట్టు నుండి ఉపసంహరించుకున్నప్పుడు ఫ్రాంచైజీ సాధారణంగా ఆ ఆటగాడి మొత్తం వేలం ధరను తిరిగి వారి పర్స్‌లో జమ చేసుకునే హక్కును కలిగి ఉంటుంది.రూ.9.2 కోట్ల రీ ఫండ్ కేకేఆర్ జట్టుకు లభించడంతో



ఆ ధరకు నాణ్యమైన ఆటగాడిని ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో నియమించుకోవచ్చు. కేకేఆర్ ఖాతాలో రూ.9.20 కోట్లు జమ అవుతాయి. ముస్తాఫిజుర్ రెహ్మాన్శ్రీను వదిలేసుకున్న క్రమంలో రీప్లేస్శ్రీమెంట్‌కు కేకేఆర్‌కు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. 2026 ఐపీఎల్ సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో రూ.2 కోట్ల బేస్ ప్రైస్‌తో ఆక్షన్‌లో నిలిచిన ముస్తఫిజుర్శ్రీను 9.20 కోట్లకు కేకేఆర్ జట్టు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మంచి ఫామ్‌లో ఉండటంతో ముస్తాఫిజుర్ కోసం చెన్నై, ఢిల్లీ జట్లతో పోటీ పడి మరీ కేకేఆర్ దక్కించుకుంది. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన బంగ్లా ప్లేయర్ గా ముస్తాఫిజుర్ నిలిచాడు. కానీ ఇరుదేశాల మధ్య చోటు చేసుకున్న పరిస్థితుల వల్ల అతడికి 2026 సీజన్ ఐపీఎల్ ఆడే అవకాశం లేకుండా పోయింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com